# గొర్రెల కాపరియైన ఒక రాజు దేవున్ని స్తుతిస్తూ పాటలు పాడాడు

పిల్లల వయసులు మరియు అవసరాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

**ప్రార్థన :** ప్రియమైన దేవా, దేవుని వాక్యంలో వ్రాయబడిన కవిత్వం యొక్క రమ్యతను మరియు మాధుర్యాన్ని ఆస్వాదించడానికి మరియు దావీదు వ్రాసిన కాపరి కీర్తనను బట్టి ఆదరణ పొందడానికి పిల్లలకు సహాయం చేయండి.

ఒక పెద్ద అబ్బాయి లేదా అమ్మాయి లేదా టీచర్ కాపరి కీర్తనను (23వ కీర్తన) చదవాలి. దేవుని అద్భుతమైన సంరక్షణను బట్టి దావీదు దేవున్ని స్తుతించినట్టుగా మనం మంచి కాపరియైన యేసును ఏ విధంగా స్తుతించవచ్చో ఈ కీర్తన తెలియజేస్తుంది.



**ప్రశ్నలు :** ప్రతి ప్రశ్నకు జవాబులు సూచించబడ్డాయి.

- దేవుడే మనలను సంరక్షిస్తున్నప్పుడు మనకు ఏదైనా తక్కువ అవుతుందా? *(1వ వచనం)*
- ఆయన మనలను ఎలాంటి స్థలాలకు నడిపిస్తాడు? *(2వ వచనం)*
- ఆయన మనలను నీతిమార్గంలో ఎందుకు నడిపిస్తాడు? *(3వ వచచనం)*
- మరణానికి మనం భయపడాల్సిన అవసరం ఉందా? *(4వ వచనం)*
- చిరకాలం మనం ఎక్కడ నివసిస్తాము? *(6వ వచనం)*

**కాపరి కీర్తన పాడండి :** 23వ కీర్తనపై ఏదైనా పాట మీకు తెలిసి ఉంటే పాడండి. లేక పిల్లలకు బాగా తెలిసిన పాట రాగంలో ఈ కీర్తనను పాడండి. లేదా ఈ కీర్తనలోని పదాలను ఉపయోగిస్తూ ఒక పాటను రూపొందించండి.

**పాట పాడేటప్పుడు అభినయం చేయండి.**

- ఆరాధన నడిపించే నాయకున్ని సంప్రదించి నాటిక ప్రదర్శనకు ఏర్పాట్లు చేయండి.

- మీ బోధనా సమయంలో పిల్లలను ప్రదర్శనకు సిద్ధపర్చండి.
- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడేలా చూడండి.
- పెద్ద పిల్లలు లేదా పెద్దవారు క్రింది పాత్రలు ధరించాలి.
- **కాపరి :** ఒక గిన్నె, ఒక సీసా, బల్ల మరియు ఒక చేతి కర్ర సిద్ధం చేసుకోవాలి.
- **కథకుడు :** కథను సంక్షిప్తంగా చెప్పి, పిల్లల ఎప్పుడు ఏం చెప్పాలో జ్ఞాపకం చేయాలి.
- చిన్ని పిల్లలు గొర్రెలు మరియు శతృవుల పాత్రలు ధరించాలి. (మోకాళ్ళు మరియు చేతుల మీద నడుస్తూ బా అని అరవాలి)
- **కథకుడు :** 23వ కీర్తన కంఠస్థంగా రెండుసార్లు చెప్పాలి లేదా చదవాలి లేదా పాడాలి. రెండవసారి, ప్రతి వచనం మెల్లిగా పలుకుతుంటే పిల్లలు ప్రతివచనానికి అనుగుణంగా ప్రదర్శన చేయాలి.

**కథకుడు :** (మొదటి వచనం)

**కాపరి :** గొర్రెలను నిమురుతూ చుట్టూ తిరగాలి.

**గొర్రెలు :** కాపరికి దగ్గరగా వెళ్ళి సంతోషంగా ఉన్నట్టు నవ్వాలి.

**కథకుడు :** రెండవ వచనం

**కాపరి :** పాత్ర క్రిందపెట్టి, గొర్రెలను దాని వైపుకు అదిలించాలి.

**గొర్రెలు :** త్రాగుతున్నట్టు నటించి తర్వాత కూర్చొని నెమరు వేయాలి.

**కథకుడు :** మూడవ వచనం

**కాపరి :** తన్ను అనుసరించమని చేతితో సంజ్ఞ చేయాలి.

**గొర్రెలు :** కాపరి వెనకాలే నడవాలి.

**కథకుడు :** 4వ వచనం

**శత్రువులు :** కుర్చీల వెనక నుండి గొర్రెలపై బాణాలు విసురుతున్నట్టుగా నటించాలి.

**గొర్రెలు :** భయపడినట్టు నటించాలి. "బా" అని అరుస్తూ చుట్టూ గుండ్రంగా తిరగాలి.

**కాపరి :** గొర్రెలను శత్రువులకు దూరంగా నడిపి శత్రువులను కర్రతో కొట్టినట్టు నటించి, వారిని పారద్రోలాలి. ఎవరిని కొట్టకూడదు. కేవలం నటించాలి.

**కథకుడు :** 5వ వచనం

**కాపరి :** గొర్రెల ప్రక్కన ఒక బల్లపెట్లాలి. సీసాలో నుండి నూనెతీసి గొర్రెలపై పోసినట్టు నటించాలి.

**గొర్రెలు :** చేతులు పైకెత్తి గిన్నె నిండిపొర్లుతున్నట్టుగా నెమ్మదిగా చేతులుపైకెత్తాలి.

**కథకుడు :** 6వ వచనం

**కాపరి :** ద్వారం తెరుస్తున్నట్టు నటించి గొర్రెలను లోపలికి పిలవాలి.

**గొర్రెలు :** ద్వారం గుండా లోనికి ప్రవేశించాలి. కాపరి చుట్టూ మోకాళ్ళుని చేతులు పైకెత్తి దేవున్ని స్తుతించాలి.

**కథకుడు :** ప్రదర్శనకు సహాయం చేసినవారందరికి వందనాలు తెలుపాలి.

**ప్రశ్నలు :** ఒకవేళ పిల్లలు ఈ ప్రదర్శనను పెద్దల కొరకు ఇచ్చినట్టయితే పైన ఉన్న ప్రశ్నలను కూడా వారు పెద్దలను అడగాలి. ఇంకా దేవుడు తన ప్రజలను ఎలా సంరక్షిస్తాడో ఉదాహరణలు చెప్పమని వారిని అడగండి. (పిల్లలు మరియు పెద్దలు ఉదాహరణలివ్వాలి)

**కాపరి కర్రను చిత్రంగా గీయాలి :** మన మంచి కాపరియైన యేసు ఎల్లప్పుడు మంచి జీవితంవైపు ఎలా నడిపిస్తాడో ఈ చిత్రం వివరిస్తుందని పెద్దలకు విషదపర్చాలి.



మన మంచి కాపరియైన యేసును గూర్చి పెద్ద పిల్లలు కవితలు లేక పాటలు వ్రాయాలి.

**పద్యము :** పిల్లలందరు కీర్తన 23వ అధ్యాయాన్ని కంఠస్థం చేయాలి.

**కంఠత వాక్యం :** పెద్ద పిల్లలు 23వ కీర్తనను కంఠస్థం చేయాలి. చిన్న పిల్లలు కీర్తన 23:1–2 కంఠస్థం చేయాలి.

**ప్రార్థన :** ప్రియమైన యేసూ నీవు అద్భుతమైన కాపరివి మాకు కావల్సింది దయచేస్తావు. అపాయంలోనూ మరణం మరియు శత్రువులు మమ్ములనెదుర్కొన్నా మేము నిన్నే నమ్ముకొంటాం. నీవు మాకు ఊరట దయచేస్తావు మరియు మరణం ద్వారా కూడా సదాకాలం నీతో జీవించడానికి పరలోకంలోకి నడిపిస్తావు. యేసు ప్రభువా త్వరగారా.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net